



# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 215 | గురువారం 07- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695





## నేను బెట్టింగ్ యాప్స్ ను కాదు గేమింగ్ యాప్స్ మాత్రమే ప్రమోట్ చేశాను

### ఈడీ విచారణ అనంతరం విజయ్ దేవరకొండ



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి ఆ సంస్థతో తాను చేసుకున్న కాంట్రాక్ట్‌తోపాటు వారి నుంచి లీగల్‌గా తీసుకున్న నగదు వివరాలన్ని (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ఈడీ అధికారులకు అందజేసినట్లు ప్రముఖ హీరో విజయ్ దేవరకొండ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో ఈడీ అధికారుల ఎదుట ఆయన విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ ముగిసిన అనంతరం హీరో విజయ్ దేవరకొండ విలేకర్లతో మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్ కేసులో తన పేరు రావడంతో ఈడీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యానని చెప్పారు. అయితే దేశంలో బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ అని రెండు రకాలు ఉంటాయని వివరించారు. తాను ఏ23 అనే గేమింగ్ యాప్ కోసం పని చేసినట్లు ఈ సందర్భంగా ఆయన స్పష్టత ఇచ్చారు.

## రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలి

- తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసే పనులు ఎవరు చేసినా బహిరంగంగా మాట్లాడతా -కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎక్కడ మాట్లాడుతున్నామనే సోయి లేకుండా అత్యంత నీచంగా వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుపై సొంత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి తన భాష మార్చుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్షాలను తిట్టడం మానేసి.. ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని సవాల్ చేశారు. 20 మంది సీమాంధ్ర కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు.

## మళ్ళీ కేసీఆర్ వస్తాడు.. కాళేశ్వరం నీరు అందిస్తారు

### : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** మళ్లీ కేసీఆర్ వస్తాడు.. కాళేశ్వరం నీరు రైతులకు అందిస్తారని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు.

అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది.

## దొంగ దీక్షలు కాదు.. బీసీల కోసం నిజమైన పోరాటం చేయండి



- కాంగ్రెస్, బీజేపీ బీసీలను మోసం చేస్తున్నాయి: సామాజిక తెలంగాణ అంటే వాస్తవిక కృషి కావాలి -ఢిల్లీలో ధర్నాలతో కాదు
- బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లండి
- జై తెలంగాణ అనడంలో ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు?: కవిత

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు .బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు

## మీపై రాహుల్, ఖర్గేలకే నమ్మకం లేదు..

### - హరీష్ రావు

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీలకు 42శాతం కోటా పేరిట రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లి చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు, మాకు బీసీ కన్న బిహారే ముఖ్యమని ఖర్గే రాలేదని విమర్శించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని ఎద్దేవా చేశారు.



## రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలి.. మహాధర్నాకు డీఎంకే మద్దతు: కనిమొళి

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందన్నారు ఆ పార్టీ ఎంపీ కనిమొళి.



### జంతర్‌మంతర్‌లో జరిగేదంతా

## నాటకమే..

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్లకు సాధనకు బుధవారం ఢిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దీక్ష అంతా నాటకమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. బుధవారం ఆయన అసిఫాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై చర్చించేందుకు తమకు రాష్ట్రపతి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలకు రాంచందర్ రావు కౌంటర్ ఇచ్చారు. అసలు జంతర్‌మంతర్ వద్ద జరిగేదంతా నాటకమేనని అన్నారు.





## బీసీ బిల్లును ఆమోదించకపోతే మోడీని గద్దె దించుతాం

- బలహీన వర్గాల హక్కుల కోసం ప్రధాని మెడలు వంచైనా సాధించుకుంటాం
- కేసీఆర్ చట్టం గుదిబండ, మోడీ పాలన బీసీలకు శాపం
- మోడీ మోచేతి నీళ్ల తాగే నేతలు మాకు సవాలు కాదు
- రాహుల్ మాట శిలాశాసనం, ఎదురైతే మరణశాసనం
- తెలంగాణ మోడల్ దేశ రాజకీయాల్లో సునామీ సృష్టించబోతోంది
- బీఆర్ఎస్ కు తెలంగాణతో పేరు బంధంతో పాటు పేగు బంధం కూడా తెగిపోయిందా?
- మా గల్లీకి వస్తే పట్టుకుంటాం.. ఢిల్లీకి మళ్లీ వచ్చేది లేదు
- ఒక్క సీటు కూడా మించనివ్వం.. మోడీ లేని బీజేపీకి భవిష్యత్ లేదన్న రేవంత్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న కేసీఆర్, రామచందర్ రావు, బండి సంజయ్, కిషన్ రెడ్డి మనకు సవాల్ కాదని మన పోటీ ప్రధాని నరేంద్ర మోడీ, ఢిల్లీలోని భారత ప్రభుత్వం మీద అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మోడీ మెడలు వంచైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకే జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ పోరుబాట పట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన బీసీ మహాధర్నాలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. 'అయ్యా ప్రధాని మోడీ గారు.. మీ గుజరాత్ నుంచి గుంట భూమి మేను అడగడం లేదు. మీ పోరుబందర్ పోర్టు నుంచి చుక్క నీళ్లు అడగలేదు. మా తెలంగాణ గడ్డమీద మా బలహీన వర్గాల ప్రజలకు మేము 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చుకుంటామంటే మీ గుజరాతోలకు వచ్చిన కడుపు మంట ఏమిటని ప్రశ్నించారు. జంతర్ మంతర్ వద్ద నుంచి నేను సవాల్ విసురుతున్నా.. మోడీ , ఎన్డీయే ప్రభుత్వం మా డిమాండ్ ను ఆమోదిస్తారా? లేక ఎర్రకోట మీద మూడు రంగుల జెండా ఎగురవేసి రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా చేసి ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామమన్నారు.

## కమిషన్లు కోర్టులు కావు..

### - నిరంజన్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** కాలేశ్వరం ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ నివేదికను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు బీఆర్ఎస్ నేతలు ఘాటుగా ప్రతిస్పందించారు. ఈ నివేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ మంత్రి నుత్తకంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు తప్పుబట్టారు. మాజీ మంత్రి ఎస్. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, "1952 నాటి కమిషన్స్ ఆఫ్ ఇన్క్వయిరీ యాక్ట్ ప్రకారం నియమించే విచారణ కమిషన్లు న్యాయస్థానాలు కావు.

## ఎన్నికల కంటే రిజర్వేషన్లు ముఖ్యం..

### లోకల్ బాడీ ఎలక్షన్స్ పై మహేశ్ కుమార్ గౌడ్



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కంటే రిజర్వేషన్లు ముఖ్యం అని అన్నారు. తమిళనాడులో 8 సార్లు స్థానిక ఎన్నికలు జరగలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి మొనగాడని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో బిల్లు కూడా పెట్టారని, రాహుల్ గాంధీ ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన చేసి చూపించారని చెబుతున్నారన్నారు.

## 2019 తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు చైనాకు ప్రధాని మోదీ..

- ఆగస్ట్ 31న చైనాకు..



**న్యూస్ డెస్క్ 06 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్ట్ 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలో టియాంజిన్‌లో జరగబోయే షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌కు మోదీ హాజరుకాబోతున్నారు. అరుణాచల్ ప్రదేశ్ దగ్గర చైనా-భారత్ సరిహద్దు విషయంలో ఘర్షణలు నెలకొన్న క్రమంలో ప్రధాని మోదీ 2019 నుంచి చైనాలో పర్యటించలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనగా.. ఆ సమయంలో పాకిస్తాన్‌కు చైనా మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌తో సరిహద్దు వివాదంపై చైనా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## నేను బెట్టింగ్ యాప్స్ ను కాదు గేమింగ్ యాప్స్ మాత్రమే ప్రమోట్ చేశాను

బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి ఏ మాత్రం సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో గేమింగ్ యాప్స్ లీగల్ అని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండ.. ఈ గేమింగ్ యాప్స్‌కి జీఎస్టీ, ట్యాక్స్, అనుమతులతో పాటు రిజిస్ట్రేషన్స్ ఉంటాయన్నారు. దేశంలో గేమింగ్ యాప్స్ ఐపీఎల్, కబాడీ, వాలీబాల్‌కి స్పాన్సర్ చేస్తున్నారని వివరించారు. అలాగే తన బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన అన్ని లావాదేవీలను ఈడీకి సమర్పించానన్నారు. ఇక తాను ప్రమోట్ చేసిన ఏ23 యాప్ అనేది తెలంగాణలోనే ఓపెన్ కాదన్నారు. తాను లీగల్‌గా ఉన్న గేమింగ్ యాప్స్‌ను మాత్రమే ప్రమోట్ చేసినట్లు ఈడీ అధికారులకు వివరించానని ఆయన చెప్పారు.

## మళ్ళీ కేసీఆర్ వస్తాడు.. కాళేశ్వరం నీరు అందిస్తారు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు.

అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

## రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలి.. మహాధర్నాకు డీఎంకే మద్దతు: కనిమొళి



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందన్నారు ఆ పార్టీ ఎంపీ కనిమొళి. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు కనిమొళి. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆగష్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

## 2019 తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు చైనాకు ప్రధాని మోదీ.. ఆగస్ట్ 31న చైనాకు..

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్ట్ 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలో టియాంజిన్?లో జరగబోయే షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్?కు మోదీ హాజరుకాబోతున్నారు. అరుణాచల్ ప్రదేశ్ దగ్గర చైనా-భారత్ సరిహద్దు విషయంలో ఘర్షణలు నెలకొన్న క్రమంలో ప్రధాని మోదీ 2019 నుంచి చైనాలో పర్యటించలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనగా.. ఆ సమయంలో పాకిస్తాన్?కు చైనా మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్?తో సరిహద్దు వివాదంపై చైనా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. భారత్?తో సరిహద్దు వివాదం సంక్లిష్టమైనదేనని, కానీ సరిహద్దు విభజన సమస్యల పరిష్కారం కోసం చర్చలకు సిద్ధమని ప్రకటించింది. ఈ పరిణామాల తర్వాత ప్రధాని మోదీ చైనా టూర్ ఖరారు కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇండియా, చైనా మధ్య ట్రేడ్ వార్ కూడా నడిచింది. భారతదేశానికి ఎగుమతి చేసే రేర్ ఎర్త్ మాగ్నెట్స్, ఎరువుల సంబంధిత ప్రొడక్ట్‌లపై చైనా రిస్ట్రిక్షన్లు పెట్టింది. భారత ప్రభుత్వం ఈ దేశం నుంచి చేసుకునే ఆరు కీలక రసాయన దిగుమతులపై యాంటీ - డంపింగ్ సుంకాలు విధించింది. స్పెషాలిటీ ఎరువుల దిగుమతులపై ఒత్తిడి పెంచుతోంది. ప్రస్తుతం చైనాతో ఇండియాకు సుమారు 99.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.5 లక్షల కోట్ల) ద్వైపాక్షిక వాణిజ్య లోటు ఉంది. దీనిని తగ్గించుకునే పనిలో మన ప్రభుత్వం ఉంది.

చైనా నుంచి చౌకగా వచ్చే రసాయనాలు భారత మార్కెట్?ను ముంచెత్తి స్థానిక పరిశ్రమలను దెబ్బతీస్తున్నాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్ (డీజీటీఆర్) తాజాగా నిర్ధారించింది. దీనిపై వాణిజ్య మంత్రిత్వ శాఖ వేగంగా చర్యలు తీసుకుంది. కిలోకు 20.87 డాలర్ల నుంచి టన్నుకు 2,000 డాలర్ల వరకు అదనపు సుంకాలు విధించింది. ఈ సుంకాలు తదుపరి ఐదేళ్లు అమలులో ఉంటాయి. ఫెర్టిసైడ్ హెర్బిసైడ్ ఉత్పత్తికి కీలకమైన పీడీడీఏపై టన్నుకు 2,017.9 డాలర్ల వరకు (రూ.1.7 లక్షలు) యాంటీ డంపింగ్ డ్యూటీని ప్రభుత్వం విధించింది.

## రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలి

రాబోయే రోజుల్లో సమయం వచ్చినప్పుడు వాళ్ల బండారం బయటపెడతానని ప్రకటించారు. తరచూ రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేస్తున్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాద్‌లో మరోసారి రెచ్చిపోయారు. ఈసారి నేరుగా.. బహిరంగంగా రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. 'నాకు మంత్రి పదవి హైకమాండ్ హామీ ఇచ్చింది. ఇంకా మూడున్నరేళ్లు రేవంత్ రెడ్డి ఉంటారు. ఆ తర్వాత ఎవరు అనేది అప్పుడు చూద్దాం. అందరం కలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది' అని రేవంత్ రెడ్డిని రాజగోపాల్ రెడ్డి తీసి పడేశారు.

'రాష్ట్ర సంపద లూటీ విషయంలో కానీ కాంట్రాక్టర్ల విషయంలో కానీ భూముల విషయంలో కానీ ఇసుక మాఫీయా విషయంలో కానీ ఏ విషయంలోనైనా సరే తెలంగాణ ప్రాంతానికి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసే పనులు ఎవరు చేసినా బహిరంగంగా మాట్లాడతా' అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. 'సోషల్ మీడియా విషయంలో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉంది. పాలకులు ఎవరైనా సరే డిజిటల్ మీడియా సోదరులను అవమానించకూడదు అది పాలసీ కాదు అని చెప్పా' అని రేవంత్ రెడ్డి తీరును కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తప్పుబట్టారు.

'నాకు మంత్రి పదవి ఇస్తా అని ఏఐసీసీ చెప్పింది. దానికి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి ఏం సంబంధం' అని సొంత అన్నను రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కమిషన్‌లు వేసి కాలయాపన చేస్తున్నారని తెలిపారు. తనకు మంత్రి పదవి కావాలంటే కేసీఆర్ ఎప్పుడో ఇచ్చేవారని గుర్తుచేశారు. 'అధిష్టానం పిలుపుమేరకే మళ్లీ నేను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చా. అధిష్టానం హామీ ఇచ్చి తీసుకొచ్చింది. తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేయాలి' అని రేవంత్ రెడ్డికి సూచించారు.

## ఎన్నికల కంటే రిజర్వేషన్లు ముఖ్యం..

మోడీకి బీసీల బాధ తెలియాలని, 50 శాతం సీలింగ్ తీసివేయాలని అన్నారు. కిషన్ రెడ్డి చోటా మోటా లీడర్ అంటూ ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జీవితంలో పనిచేసి గెలవలేదని విమర్శించారు. ఎప్పుడూ దేవుళ్లు అని అంటారు, చేతకాని దద్దమ్మలు దేవుడి పేరిట రాజకీయం చేస్తున్నారని అన్నారు. ముస్లింలను పక్కన పెడితేనే మద్దతు ఇస్తామంటున్నారని మండిపడ్డారు. బీసీ పేరుతో బండి సంజయ్ ఓట్లు దన్నుకున్నారని విమర్శించారు. బీసీలకు మద్దతుగా అన్ని కులాల నేతలు వచ్చారని, రాహుల్ గాంధీలా రేవంత్ చరిత్ర పుటల్లోకి ఎక్కుతారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుంది.. రిజర్వేషన్లకు ఆమెదం తెలుపుతుందని చెప్పారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు మహాధర్నాకు వచ్చాయని చెప్పారు.

## మీపై రాహుల్, ఖర్గేలకే నమ్మకం లేదు..హరీష్ రావు

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీలకు 42శాతం కోటా పేరిట రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లి చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు, మాకు బీసీ కన్న బిహారే ముఖ్యమని ఖర్గే రాలేదని విమర్శించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని ఎద్దేవా చేశారు. "మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం" అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ "ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేశారన్నారు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల దోరణి చూస్తేనే అర్థమవుతోందని పేర్కొన్నారు.

## కమిషన్లు కోర్టులు కావు - నిరంజన్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ నివేదికను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు బీఆర్ఎస్ నేతలు ఘాటుగా ప్రతిస్పందించారు. ఈ నివేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ మంత్రి నుత్తకంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు తప్పుబట్టారు.మాజీ మంత్రి ఎస్. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, "1952 నాటి కమిషన్స్ ఆఫ్ ఇన్క్వయిరీ యాక్ట్ ప్రకారం నియమించే విచారణ కమిషన్లు న్యాయస్థానాలు కావు. ఇవి వాస్తవాలను కనుగొనే ప్యానెల్స్ మాత్రమే. సిఫార్సులు చేస్తాయి కానీ కోర్టుల్లా తీర్పులు ఇవ్వలేవు," అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఈ నివేదికను వక్రీకరిస్తూ రాజకీయ లాభం కోసం వాడుకుంటోందని ఆయన విమర్శించారు. 665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించి, తమకు అనుకూలమైన అంశాలనే లీక్ చేస్తూ బీఆర్ఎస్, ముఖ్యంగా కె. చంద్రశేఖర్ రావుపై దాడి చేస్తున్నారని ఆరోపించారు.

కమిషన్ ఎందుకు కేవలం కేసీఆర్, మాజీ మంత్రులు టి. హరీశ్ రావు, ఈటలరాజేందర్ మరియు కొంతమంది అధికారులపైనే తప్పుబాటు చూపిందని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో వివిధ దశల్లో పాల్గొన్న ఇతరులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

విధాన మండలిలో ప్రతిపక్ష నాయకుడు ఎస్. మధుసూదన చారి మాట్లాడుతూ, "సంస్థల సమగ్రత గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు. ఎమర్జెన్సీ కాలం నుంచి ఎన్నో ప్రభుత్వాలను పడగొట్టే వరకు కాంగ్రెస్ సంస్థలను వక్రీకరించిన చరిత్ర కలిగింది. ఇప్పుడు అదే ధోరణితో ఘోష్ కమిషన్ నివేదికను రాజకీయరంగంలో వాడుకుంటోంది," అని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు జి. దేవి ప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నివేదికలో తమకు అనుకూలమైన విషయాలను మాత్రమే ఎంచుకుని ప్రచారం చేస్తోందని ఆరోపించారు. హరీశ్ రావు ఇటీవల చేసిన వివరణాత్మక ప్రతివాదనను ఎదుర్కొనే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని, ఉంటే తమ సొంత ప్రెజెంటేషన్‌తో సమాధానం ఇవ్వాలని సవాలు విసిరారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకం ఉందా అనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. గతంలో రేవంత్ చేసిన వ్యతిరేక పక్షపాతం వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, "బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోంది. అదే నివేదికలో పేర్లు ఉన్న తమ సొంత మంత్రులు, అధికారులు మాత్రం రక్షణ పొందుతున్నారు," అని విమర్శించారు. ఈ పరిణామాలతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ నివేదిక చుట్టూ రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి.

## బీసీ బిల్లును ఆమోదించకపోతే మోడీని గద్దె దించుతాం

విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ముక్తకంఠంతో 4 కోట్ల తెలంగాణ ప్రజలు విజ్ఞప్తి చేస్తే మా ఆలోచనలు, మా బిల్లలను తుంగలో తొక్కే అధికారం ఎవరిచ్చారని మోడీని, బీజేపీని సీఎం ప్రశ్నించారు. నరేంద్ర మోడీ మా బద్ధ శత్రువు అని బీసీలకు న్యాయం చేయాలనే ఆలోచన లేదన్నారు. మోడీ ఆలోచనలు ఎలా ఉన్నా మోడీ మోచేతి నీళ్లు తాగే రామచందర్ రావు, బండి సంజయ్, కిషన్ రెడ్డికి ఏం పోయే కాలం వచ్చిందని ప్రశ్నించారు. మీరు మళ్లీ తెలంగాణకు రారా? తెలంగాణ బలహీనవర్గ ప్రజల ఓట్లు మళ్లీ అడగరా? తెలంగాణ ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని భారత్ జోడో యాత్రలో రాహుల్ హామీ ఇచ్చారు. కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో దీనిపై భరోసా ఇచ్చాం. దేశంలో గతంలో ఏ సీఎం చేయని సాహసం మేం చేసి చూపించాం. కులగణనతో చరిత్రలో నిలిచిపోయే అవకాశం నాకు దక్కిందన్నారు.

మా దీక్షను కేటీఆర్ డ్రామా అని అంటున్నారు. కానీ కేటీఆర్ పేరులోనే డ్రామా ఉంది. నీ ఇంట్లో, ఒంట్లో, నీ రక్తంలోనే డ్రామా ఉందని డ్రామాలు వేసుకుంటునే నీ కుటుంబం బతుకుతోందని కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. మీ ఇంట్లోనే ఒకరు బీసీలకు అనుకూలం అంటే మరొకరు వ్యతిరేకిస్తున్నారు. మూడో వ్యక్తి మధ్యస్థం అంటున్నారు. అటు ఇటు కానోడు కూడా నా గురించి మాట్లాడుతున్నాడు అంటూ సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకులు మోడీ మోచేతి నీళ్లు తాగి బతకొచ్చు. మరి బీఆర్ఎస్ వాళ్లు మోడీ చెప్పులు మోచి బతుకుతున్నారా? మీరు మాకు అండగా నిలబడకుండా మోడీతో ఎందుకు అంటకాగుతున్నారు అని నిలదీశారు. మీకు తెలంగాణతో పేరు బంధంతో పాటు ఇక పేగు బంధం కూడా తెగిపోయిందా? అని ప్రశ్నించారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ ఎందుకు రాలేదని నిలదీశారు. మన దీక్ష బీఆర్ఎస్ వాళ్లకు డ్రామాలా కనిపిస్తోందా అని బీసీలను అడిగారు. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే వందేళ్ల సమస్యకు ఏడాదిలో పరిష్కారం చూపించామన్నారు. నువ్వా మా చిత్తశుద్ధిని ప్రశ్నించేంది? నీ దిక్కుమాలిన మాటలు, నీ దివాళకోరుతనం బండకేసి కొట్టినా? మీ బుద్ధిమారలేదని ధ్వజమెత్తారు. కేసీఆర్ బలహీనవర్గాలపై కక్షతో 50 శాతం మించకుండా చట్టం చేశారని కేసీఆర్ చేసిన చట్టం గుదిబండగా మారిందన్నారు.

కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఎవరు ప్రశ్నించడలేరని తెలంగాణ మోడలే దేశానికి రోల్ మోడల్ అయిందన్నారు. కులగణన, 42 శాతం రిజర్వేషన్లతో ఈ తెలంగాణ మోడల్ దేశ రాజకీయాల్లో సునామీ సృష్టించబోతున్నదని ఈ సునామీలో ఎన్డీయే బంగాళాఖాతంలో కలిసిపోతుందని మోడీ కుర్చీ దిగిపోబోతున్నారని అన్నారు. నరేంద్ర మోడీని అటల్ బిహార్ వాజ్ పేయి, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చాలా కాలంగా చూస్తున్నారు. కానీ మోడీ మీరు కుర్చీ దిగొద్దు. వాజ్ పేయ్, ఆర్ఎస్ఎస్ చేయలేని పనిని 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో మోడీని గద్దెదించుతామన్నారు. ఇదే మా శపథం అని జంతర్ మంతర్ సాక్షిగా చెబుతున్నానన్నారు. మోడీ లేకుంటే బీజేపీకి 150 సీట్లు కూడా రావని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే అంటున్నారు. కానీ నిశికాంత్ దూబే మీరు డైరీలో రాసుకోండి. మోడీ పేరుతోనే మీరు వచ్చే ఎన్నికలకు రావాలని 150 కంటే ఒక్క సీటుకూడా ఎక్కువ రానివ్వమన్నారు.

రాహుల్ మాటకు ఎదురొస్తే మరణశాసనమే:


ఇవాళ మోడీకి ఉన్న మార్గం ఒక్కటే. గద్దెమీదుంటే మా బీసీ బిల్లులు ఆమోదించండి. లేదా మిమ్మల్ని గద్దె దించే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. మోడీ, బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజల పోరాట శక్తిని తక్కువ అంచనా వేస్తున్నారు. ఓబీసీలకు కులగణన చేసి రిజర్వేషన్లు ఇవవాలని రాహుల్ గాంధీ కంకణబద్ధుడై బయలుదేరారు. దేశం నలుమూలలుగా ఇది ఎజెండాగా మారింది. తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. రాహుల్ గాంధీ మాటే శిలాశాసనంగా మారింది.దీన్ని ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత నాది, మా మంత్రి మండలిది. ఎవరైనా రాహుల్ గాంధీ శిలాశాసనానికి ఎదురొస్తే వారి పాలిట మరణశాసనం తెలంగాణ రాష్ట్రం రాయబోతున్నదన్నారు. మేము పంపిన రెండు బిల్లులు తక్షణమే ఆమోదించాలి. మేము పంపిన ఆర్డినెన్స్ ను ఆమోదించండి. లేదా ఇక మళ్లీ మేము ఢిల్లీ వచ్చేది ఉండదని మీరు మా గల్లీకి వస్తారు కదా అక్కడే పట్టుకుంటామన్నారు.

## జంతర్‌మంతర్‌లో జరిగేదంతా నాటకమే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్లకు సాధనకు బుధవారం ఢిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దీక్ష అంతా నాటకమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. బుధవారం ఆయన అసిఫాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై చర్చించేందుకు తమకు రాష్ట్రపతి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలకు రాంచందర్ రావు కౌంటర్ ఇచ్చారు. అసలు జంతర్‌మంతర్ వద్ద జరిగేదంతా నాటకమేనని అన్నారు.

బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని.. ఒకవేళ ఉంటే బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను చేర్చకుండా కేంద్రానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపించాల్సి ఉండే అని కామెంట్ చేశారు. రిజర్వేషన్లపై అసలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ అవసరమే లేదన్నారు. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ కంటే కేంద్ర మంత్రులే ఎక్కువ సార్లు అపాయింట్‌మెంట్ ఇచ్చారని సెటైర్లు వేశారు. రాహుల్ గాంధీ కంటే రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అమిత్ షాలనే ఎక్కువగా కలిశారని తెలిపారు. ముస్లింలకు బీజేపీ వ్యతిరేకం కాదని రాంచందర్ రావు అన్నారు.

## దొంగ దీక్షలు కాదు.. బీసీల కోసం నిజమైన పోరాటం చేయండి



**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు .బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయ శంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని స్మరించుకున్నారు ఎమ్మెల్సీ కవిత.

జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత.

జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు

## మహిళా ఎమ్మెల్యే పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటు: హరీశ్‌రావు

**న్యూస్ డెస్క్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** మొట్టమొదటి మహిళా హోం మంత్రి, సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు.ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.



# బీసీ ముసుగులో కాంగ్రెస్ మతపరమైన ఆటలు!

- జంతర్ మంతర్‌కు బీసీలు కరువై, పేమెంట్ ప్రదర్శకులు!
- 42% రిజర్వేషన్ అంత నాటకం
- ముస్లింల రిజర్వేషన్‌కి బీసీ ముసుగు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం టౌన్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల పేరిట మత రాజకీయాలకు దారితీసే కుట్రను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందని, బీసీల హక్కులను ముసుగుగా ఉపయోగిస్తూ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనే అజెండాతో ముందుకు సాగుతుండటం బాధాకరమని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మం బీజేపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ ధర్నా ప్రయోజనాల వెనుక దాగిన అసలైన లక్ష్యాన్ని బహిర్గతం చేశారు. “డిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీల హక్కుల కోసం కాదు. అది పూర్తిగా ముస్లింలకు రిజర్వేషన్ కల్పించే ప్రయత్నమే. బీసీ రిజర్వేషన్ బిల్లుతో మతపరమైన వర్గాలకు లాభం చేకూర్చాలన్నదే వారి దుశ్చింతన,” అని మండిపడ్డారు. నిజమైన బీసీ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను వేదికగా పెట్టుకొని ముస్లింలకు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. “బీసీలకు ఐదు శాతం, ముస్లింలకు పక్కాగా ఇరవై శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న కాంగ్రెస్ విధానం రాజ్యాంగానికి విరుద్ధం. మతపరమైన రిజర్వేషన్ అనేది రాజ్యాంగం స్పష్టంగా నిషేధించింది,” అని స్పష్టం చేశారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాకు బీసీల మద్దతు కరువై, పేమెంట్ ఆర్టిస్టులను తీసుకెళ్లి బంధువుల మధ్య తలెత్తే దయనీయ దృశ్యాలను కనిపించేలా చేశారు. “ఇది బీసీలకు సంఘటన కాకుండా బీజేపీపై కుట్రగా అభివర్ణించాల్సిన స్థితి. కాంగ్రెస్ నేతలు సమాజాన్ని



మోసం చేస్తున్నారు,” అని విమర్శించారు.

**ఒక బీసీని సీఎం చేసిన దాఖలా ఉందా?**

బీసీల హక్కులపై పెద్ద గొంతుగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క బీసీ నేతను కూడా ముఖ్యమంత్రిగా చేసిందా? అని ప్రశ్నించారు. “బీసీలు వాడుకునే వస్తువులుగా మారిపోయారు. పదవులు బీసీలకు ఇవ్వడం కన్నా తమ నేతల కులరాజకీయాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి,” అని మండిపడ్డారు. “బీసీ డిక్లరేషన్ కేవలం మాటల మాయ. బడ్జెట్‌లో దానికి ప్రతిఫలించేదేమీ లేదు. రూ. 20 వేల కోట్ల సబ్ ప్లాన్ హామీ గాలికి వదిలేశారు. ఇది బీసీలను మోసం చేసే అత్యంత ఘోరమైన రాజకీయ వ్యూహం,” అని పేర్కొన్నారు.

**కేంద్రంలో బీసీ అభ్యున్నతికి బీజేపీ కృషి**

బీజేపీ పాలనలో బీసీల అభ్యున్నతి కోసం అనేక ప్రయోజనాత్మక పథకాలు అమలవుతున్నాయని, ప్రధానమంత్రి ముద్రా యోజన, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్, బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడం వంటి విషయాలను ఉదహరించారు. “మేం హామీ ఇచ్చిన వాటిని నెరవేర్చే బాటలో ఉంటాం. కాంగ్రెస్‌లా మాటలు చెబుతూ మోసంచేయం,” అని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించిన ఆయన, “ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని భయపడి బీసీ రిజర్వేషన్ బిల్లు లేవనెత్తారు. కానీ దాన్ని సీరియస్‌గా తీసుకోనవసరం లేదు. ప్రజలు మోసాల్ని గుర్తించగలరు,” అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఈ వి రమేష్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, ఆల్లిక అంజయ్య, కుమిలి శ్రీనివాసరావు, పమ్మి అనిత, తడుపునూరి రవీందర్ , రుద్రగాని మాధవ్, జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత అయోధ్య మరణం పట్ల సీపీఎం సంతాపం



**ఖమ్మం టౌన్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** సీపీఐ సీనియర్ నేత బొల్లోజు అయోధ్య ఆకస్మిక మరణం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయోధ్య మృతి చెందారు. ఆయన మరణం పట్ల సిపిఎం జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి పినపాక నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ నేతగా.. అక్కడి గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆయన ఎనలేని సేవలు చేశారని నివాళి అర్పించారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి, ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ శ్రేణులకు ప్రగాఢ సానుభూతి ని తన ప్రకటన లో తెలిపారు.

## పాలస్తీనపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకించండి



**ఖమ్మం టౌన్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్దోన్మదాని నరమేధని ప్రజాస్వామ్యవాదులందరు వ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలని జమాత్ ఏ ఇస్లామి హింద్ మరియు జమాత్ ఏ ఉలేమా హింద్ నాయకులు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుదోన్మదాని నరమేధని కొనసాగిస్తుందని, యుద్ధంలో ఇప్పటికే సుమారు 60 వేలమంది చనిపోయారని ఆయన అన్నారు.చివరికి యుద్ధ నీతిని మర్చిపోయి పాఠశాలలపై, హాస్పిటల్ లపై బాబులు వేస్తున్నారని,చిన్నపిల్లలు సుమారు 20 వేలమంది చనిపోయారనీ వారుఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని,త్రాగడానికి నీళ్ళు లేక చనిపోతున్నారని పాలస్తీనా అందరి హృదయాలను కదిలించే హృదయ విదారకరంగా మారిందని అన్నారు. పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్దోన్మదాని నరమేధని ప్రజాస్వామ్యవాదులందరు వ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలనీ పిలుపునిచ్చారు. ర్యాలీ పోస్టర్ ను రిలీజ్ చేసరు. ఇందులో జమాత్ ఏ ఇస్లామి హింద్ నాయకులు మొహమ్మద్ ఇలియాస్ ఇలియాస్, జైనుల్ పాషా, అబ్దుల్ సమీ జమాత్ ఉలేమా హింద్ నాయకులు మౌలానా సయీద్ అహ్మద్ కాశ్మీ, హఫీజ్ ఉస్మాన్, హఫీజ్ ఫజల్ పాల్గొనారు.

## సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి

### మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం టౌన్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.

## సిపిఐ నేత అయోధ్య మరణం

### ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి



**ఖమ్మం బ్యూరో, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** సీపీఐ సీనియర్ నేత బొల్లోజు అయోధ్య ఆకస్మిక మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయోధ్య మృతి చెందారు. ఆయన మరణం పట్ల రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి పినపాక నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ నేతగా.. అక్కడి గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆయన ఎనలేని సేవలు చేశారని నివాళి అర్పించారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి, ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ శ్రేణులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

## స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



**ఖమ్మం టౌన్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్యతో కలిసి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి, బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు.ప్లాస్టిక్ బ్యాగులతో పర్యావరణానికి, భూమాతకు తీవ్రంగా నష్టం కలుగుతుందని, తద్వారా ప్రజలందరికీ అనారోగ్యం కలుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మా పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఆవిష్కరించడానికి బాధ్యతతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలని, వాడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆచార్య జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం టౌన్, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** ఆచార్య జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళ్లు అర్పించారు అ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ గారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవిగా ఎప్పటికీ నిలుస్తాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన సేవలకు గౌరవంగా ఒక విశ్వవిద్యాలయానికి, ఒక జిల్లాకు ఆచార్య జయశంకర్ పేరు పెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. నేటి తరం యువత ఆయన ఆశయాలను తెలుసుకొని ఆ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఆచార్య జయశంకర్ తన విద్యా జీవితం మొత్తాన్ని తెలంగాణ హక్కుల కోసం అంకితం చేసారని విద్యావేత్తగా, పరిశోధకుడిగా, ఉద్యమ నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా కలిసి నడవాలని అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని నామ తన సందేశంలో తెలిపారు.

## రాజ్యసభలో బనకచర్ల పై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం



**న్యూఢిల్లీ బ్యూరో, 06 ఆగష్టు (కెరటం న్యూస్):** గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం పేరుతో ఏపీ సర్కారు చేస్తున్న జల దోపిడిపై చర్చకు బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభలో బుధవారం వాయిదా తీర్మానం ఇచ్చింది. సెంట్రల్ వాటర్ కమిషన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్, అపెక్స్ కౌన్సిల్ అనుమతులేవీ లేకుండానే ఏపీ ప్రభుత్వం బనకచర్లను నిర్మిస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి ఆరోపించారు. గోదావరి నీళ్లను అక్రమంగా వినియోగించుకుంటూ..తెలంగాణ నీటి హక్కులకు నష్టం కలిగిస్తున్నందున 267 పద్దు కింద సురేష్ రెడ్డి వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చారు. అత్యవసర అంశం అయినందున బుధవారం నాటి సభా కార్యకలాపాలన్నింటినీ రద్దు చేసి బనకచర్ల అంశంపై చర్చించాలని ఆయన కోరారు. ఈ తీర్మానాన్ని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తోసిపుచ్చి, చర్చకు నిరాకరించారు.

# చెన్నైలోకి టీమిండియా మోస్ట్ బ్యాడ్‌లక్ ప్లేయర్ ఎంట్రీ..?



స్పోర్ట్స్ న్యూస్,06 ఆగస్టు (కెరటం న్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్-19 మినీ వేలానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్ భారీ డీల్ చేసే అవకాశం ఉంది. అది కూడా రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు సామ్సన్‌ను కొనుగోలు చేయడం ద్వారా..! గత కొన్ని రోజులుగా ఇలాంటి వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.

ఈ వార్తల తర్వాత, చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ అధికారి ఒకరు ఐపీఎల్ 2026 ట్రేడ్ విండో ద్వారా సంజు సామ్సన్‌ను ఎంపిక చేయడానికి ఆసక్తిగా ఉన్నారని ధృవీకరించారు. “మేం ఖచ్చితంగా సామ్సన్ ఎంపిక కోసం ఎదురు చూస్తున్నాం. ఎందుకంటే అతను పూర్తి స్థాయి ఆటగాడు. కాబట్టి అతన్ని జట్టులోకి తీసుకురావడానికి మేము ఉత్సాహంగా ఉన్నాం” అని ఆయన అన్నారు.

సంజు సామ్సన్ ఒక భారతీయ బ్యాట్స్ మాన్. అతను వికెట్ కీపర్, ఓపెనర్ కూడా. అతను ఎంపికకు అందుబాటులో ఉంటే, అతనిని మా జట్టులోకి తీసుకునే అవకాశాన్ని మేం ఖచ్చితంగా పరిశీలిస్తాం. అయితే, చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ అధికారి ఒకరు సామ్సన్ పై నిఘా ఉంచడం నిజమేనని స్పష్టం చేశారు.

అందువల్ల, సంజు సామ్సన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరుతాడనే వార్త ప్రాముఖ్యతను సంతరించుకుంది. కానీ ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఈ వార్తలకు తెరదించింది. వచ్చే సీజన్‌లో కూడా సామ్సన్ రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడతాడని వారు ధృవీకరించారు.

అయితే, సంజు సామ్సన్ రాజస్థాన్ రాయల్స్ జట్టులోనే ఉంటాడని మాత్రమే ధృవీకరించాడు. అందువల్ల, IPL 2026 లో కూడా సంజు సామ్సన్ RR జట్టుకు నాయకత్వం వహిస్తారని మనం ఎదురుచూడవచ్చు.

# క్రికెట్ గ్రౌండ్‌లో ప్రత్యక్షమైన నక్క.. రచ్చ రచ్చ చేసిందిగా!




స్పోర్ట్స్ న్యూస్,06 ఆగస్టు (కెరటం న్యూస్):మెన్స్ హండ్రెడ్ టోర్నమెంట్‌లో ఆగస్టు 5 నాడు లార్డ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టు 6 వికెట్ల తేడాతో లండన్ స్పిరిట్‌ను ఓడించింది. అయితే, ఈ మ్యాచ్‌లో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. మ్యాచ్ మధ్యలో ఒక నక్క మైదానంలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించింది. అది ఫీల్డ్‌లో పరుగులు పెడుతూ కాసేపు అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సమయంలో మ్యాచ్‌కు కొంత సేపు అంతరాయం కలిగింది.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన లండన్ స్పిరిట్ జట్టు కేవలం 94 బంతుల్లో 80 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఇన్విన్సిబుల్స్ జట్టు 69 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. రషీద్ ఖాన్ అద్భుత బౌలింగ్‌తో (3 వికెట్లు, 3 క్యాచ్‌లు) ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. లండన్ స్పిరిట్ ఇన్నింగ్స్ లో కెప్టెన్ కేన్ విలియంసన్, వార్నర్, జెన్నింగ్స్ రాణించలేకపోయారు. అష్టన్ టర్నర్ (21) మినహా మరెవ్వరూ 20 పరుగులు కూడా చేయలేకపోయారు. రషీద్ ఖాన్ 20 బంతుల్లో 3 వికెట్లు తీసి ప్రత్యర్థిని కట్టడి చేశాడు. సామ్ కరన్ కూడా 3 వికెట్లు తీసి సహకారం అందించాడు. దీనితో లండన్ స్పిరిట్ టిమ్ మొత్తం 80 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇక లక్ష్య ఛేదనలో విల్ జాక్స్ (24), తవండ ముయెయే (18) మంచి ఆరంభం ఇచ్చారు. ఆ తర్వాత సామ్ కరన్ (14), ఫెరెరా (9లి) హిట్టింగ్‌తో 69 బంతుల్లోనే 4 వికెట్లు కోల్పోయి టార్గెట్ చేరుకున్నారు. ఇక బౌలింగ్ లో లియామ్ డాసన్ 2 వికెట్లు నేలకూల్చాడు.

# స్టుపిడ్ క్వశ్చన్ కి సూపర్ ఆన్సర్ ఇచ్చిన ‘లోకేష్ కనకరాజ్’



మూవీ న్యూస్, 06 ఆగష్టు (కెరటం న్యూస్): తమిళ్ లో ఇప్పుడు స్టార్ దర్శకుడు మరో మాట లేకుండా చెప్పే పేరు లోకేష్ కనకరాజ్. ఖైదీ, విక్రమ్, మాస్టర్, లియో సినిమాలతో అగ్ర దర్శకుడిగా మారాడు. మనోడితో సినిమాలు చేసేందుకు ఎగబడుతున్నారు స్టార్ హీరోలు. ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా ‘కూలీ’ సినిమాను తెరకెక్కించాడు. ఇండియాస్ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ గా వస్తున్నఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నెల 14న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ నేపథ్యంలో పలు మీడియాలతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాడు. తాజాగా ఓ ప్రెస్ మీట్ లో ‘విజయ్, కమల్ హాసన్, రజనీకాంత్ వంటి స్టార్ హీరోలను డైరెక్ట్ చేసిన మీరు ఇప్పుడు మీ నెక్ట్స్ సినిమాను టైర్ 2 హీరో అయిన కార్తీ తో ఖైదీ 2 ను తెరకెక్కిస్తున్నాను అని చెప్పారు. అందుకు మీరు రిగ్రెట్ గా ఫీల్ అవుతున్నారా అని లోకేష్ ను ప్రశ్నించాడు ఓ మీడియా ప్రతినిది. ఆ స్టుపిడ్ ప్రశ్నకు హుందాగా బదులిచ్చిన లోకేష్’ నాతో ఎవరు లేనప్పుడు నన్ను నమ్మి నా టాలెంట్ ను ప్రపంచానికి పరిచయం చేసింది కార్తీ. నా వరకు కార్తీ ఒక సూపర్ స్టార్. ఖైదీ సినిమా టైమ్ లో ఆయన నన్ను నమ్మారు. దాని వల్లే నేను ఈ రోజు ఇక్కడ ఉన్నాను. నేను బలంగా చెప్తున్నా ఖైదీ 2 తో కార్తీకి భారీ హిట్ ఇస్తాను’ అని అన్నారు. ఒక స్టుపిడ్ క్వశ్చన్ కి సూపర్ గా సమాధానం ఇచ్చావ్ లోకేష్ అని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# మంచు మనోజ్ కొత్త చిత్రం.. టైటిల్ ఇదే




మూవీ న్యూస్, 06 ఆగష్టు (కెరటం న్యూస్): తాను ఇండస్ట్రీకి వచ్చి 21 ఏళ్లు అయిందని మంచు మనోజ్ తెలిపారు. ఇన్నేళ్లుగా తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న ప్రేక్షకులు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా తన 21వ చిత్రాన్ని ప్రకటించారు. ఇంతమంది ఆదరణను సొంతం చేసుకోగలగడం తన అదృష్టమన్నారు.

ఇక తన 21వ చిత్రం ‘డేవిడ్ రెడ్డి’ అనే పేరుతో తెరకెక్కనున్నట్లు మనోజ్ తెలిపారు. హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది సిద్ధం కానుంది. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో 1897 - 1922 మధ్య జరిగిన సంఘటనల ఆధారంగా రూపొందనుంది. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. మేజర్ చంద్రకాంత్ సినిమాలో బాలనటుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు మంచు మనోజ్ . ఆ తర్వాత ‘దొంగ దొంగది’ సినిమాలో హీరోగా నటించారు. చాలా విరామం తర్వాత ఇటీవల ‘భైరవం’లో కనిపించారు. గజపతి వర్మగా ఆలయ భూములను, నగలను రక్షించే పాత్రలో మెప్పించారు. ఈ సినిమాతో నటుడిగా తనకు కొత్త జన్మ మొదలైందని తెలిపారు. ప్రస్తుతం ‘మిరాయ్’, వాట్ ది ఫిష్‌లో నటిస్తున్నారు.

# వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సిందూర్ కుంకుమార్చన

## వందలాదిగా తరలివచ్చిన మహిళాభక్తులు...

విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంలోని ఇల్లందు క్రాస్ రోడ్‌లోని జలాంజనేయ స్వామి ఆలయంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింధూర్ కుంకుమార్చన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వీహెచ్‌పీ ఉపాధ్యక్షులు బొడ్డు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాలైన వరంగల్, కృష్ణా, నలగొండ, సూర్యాపేట, భద్రాచలం తదితర జిల్లాలకు చెందిన మహిళా భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ వైస్ ప్రెసిడెంట్ బొడ్డు కృష్ణ మాట్లాడుతూ సింధూర కుంకుమ పూజ విశిష్టతను వివరిస్తూ విశేషంగా హాజరైన హిందూ సోదరీమణులందరికీ వివరించడం జరిగింది. అలాగే హిందూ సమాజం మీద, హిందూ దేవాలయాల మీద



జరిగే దాడులను ఖండిస్తూ హిందూ బాలికలకు మీద కానీ దేవీ దేవతల మీద గాని అన్యమతస్తులు చేసే తప్పుడు ప్రచారాల్ని దాడుల్ని సహించేది లేదని ఇక మీద చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ ఉపాధ్యక్షులు బొడ్డు కృష్ణతో పాటు మాతృశక్తి అధ్యక్షురాలు కన్నెగంటి నాగమణి, అరుణ, కృష్ణ ప్రియ, ప్రభావతిరెడ్డి, నాగేశ్వరరావు, రవికుమార్, రాణి, వీహెచ్‌పీ  కార్యదర్శి రమాదేవి, సహాయ కార్యదర్శి రామకృష్ణ, తదితర పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 1200 మంది వరకూ మహిళాభక్తులు పాల్గొన్నారు. సింధూర్ కుంకుమార్చన కార్యక్రమంతో  ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని జలాంజనేయ స్వామి ఆలయం ఉదయం నుండి సాయంత్రం వరకూ సందడిగా మారింది.

**కుంకుమ పూజ విశిష్టత..**

కుంకుమ పూజ అనేది హిందూ సాంప్రదాయంలో అమ్మవారికి చేసే ఒక ముఖ్యమైన పూజా కార్యక్రమం. ఇది సాధారణంగా పసుపు, నిమ్మరసం మరియు పటిక కలిపి తయారు చేసిన కుంకుమతో నిర్వహిస్తారు. కుంకుమను స్త్రీలు నుదుటిపై బొట్టుగా పెట్టుకోవడం ఒక సంప్రదాయం. ఇది శక్తికి, సౌభాగ్యానికి, శుభానికి ప్రతీకగా భావిస్తారు. కుంకుమ పూజలో, భక్తులు తమ కోరికలను, ప్రార్థనలను అమ్మవారికి తెలియజేస్తారు.

**కుంకుమ పూజ యొక్క ముఖ్య ఉద్దేశాలు:**

**అమ్మవారి అనుగ్రహం:**

కుంకుమ పూజ చేయడం ద్వారా, భక్తులు అమ్మవారి అనుగ్రహం, ఆశీస్సులు పొందుతారని నమ్ముతారు. కుంకుమ పూజలో తమ కోరికలను అమ్మవారికి చెప్పుకోవడం ద్వారా, అవి నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తారు. కుంకుమ స్త్రీలకు సౌభాగ్యానికి ప్రతీక. కాబట్టి, కుంకుమ పూజ చేయడం ద్వారా స్త్రీలు తమ సౌభాగ్యాన్ని, సుఖాన్ని కోరుకుంటారు. కుంకుమ పూజ చేయడం వలన ఆరోగ్యం కూడా లభిస్తుందని నమ్మకం. కుంకుమ పూజ ద్వారా దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని భావిస్తారు. కుంకుమ పూజలో కుంకుమను ఉపయోగించడం వెనుక ఒక శాస్త్రీయ కారణం



కూడా ఉంది. మానవ శరీరంలో ఏడు చక్రాలు ఉంటాయని, అందులో ఆరో చక్రం రెండు కనుబొమ్మల మధ్య ఉంటుందని, దీనిని ఆజ్ఞా చక్రం లేదా మూడవ నేత్రం అని అంటారని నమ్ముతారు. ఈ చక్రం ద్వారానే మనుషులు భగవంతుని దర్శించ గలరని విశ్వాసం. కుంకుమను ఈ చక్రంపై పెట్టుకోవడం ద్వారా, ఆ శక్తిని ఉత్తేజితం చేయవచ్చని నమ్ముతారు. కుంకుమ పూజ అనేది కేవలం ఒక మతపరమైన ఆచారం మాత్రమే కాదు, ఇది ఒక సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక సంప్రదాయం కూడా. కుంకుమ పూజలో పాల్గొనడం ద్వారా, భక్తులు తమ విశ్వాసాన్ని, సంస్కృతిని చాటుకుంటారు. కుంకుమ హిందువులకు చాలా పవిత్రమైనది. స్వచ్ఛమైన కుంకుమను తయారుచేయడానికి పసుపు, పటిక, నిమ్మరసం వాడతారు. కుంకుమను సాధారణంగా నుదుటి మీద పెట్టుకుంటారు. భారతీయ తత్వశాస్త్రం ప్రకారం మానవ శరీరం మొత్తం ఏడు చక్రాలు (శక్తికేంద్రాలు) గా విభజింపబడి ఉంటుంది. ఇవి





వెన్నుపాము చివరన మూలాధార చక్రంతో మొదలై తలపైన సహస్రాధార చక్రంలో అంతమవుతాయి. ఇందులో ఆరోది రెండు కనుబొమ్మల మధ్య ఉండే ప్రదేశం. దీనినే ఆజ్ఞా చక్రం లేదా మూడో నేత్రం అని కూడా అంటారు. ఈ నేత్రం ద్వారానే మనుషులు భగవంతుని దర్శించగలరని హిందువుల విశ్వాసం. అందుకు ప్రతీకగా ఇక్కడ కుంకుమ ధరిస్తారు.ఇక్కడే అన్ని నాడుల కేంద్రం ఉంటుందని భారతీయ  సంస్కృతిలో గురువుల నమ్మకం. (7200నాడులు శరీరంలో ఉంటాయి) ఈ కనుబొమ్మల మధ్యలో వేలితో బొట్టు పెట్టుకునేప్పుడు నొక్కడం ద్వారా శరీరంలో అన్ని నాడులు చైతన్యవంతం అవుతాయి.

**ధరించే విధానం**

శివ భక్తులు విభూతితో మూడు అడ్డ నామాలు తీసి మధ్యలో కుంకుమ బొట్టు పెడతారు.

విష్ణుభక్తులు నాముగడ్డతో రెండు నిలువు నామాలు తీసి మధ్యలో కుంకుమతో నిలువు నామం పెడతారు. వీరి సాంప్రదాయంలో రెండు తెలుపు నామాలు విష్ణువు పాదాలతో సమానం. మధ్యలో ఎర్రనామం లక్ష్మీ దేవికి ప్రతీకగా భావిస్తారు.

మహిళలు హిందువులలో పెళ్ళి జరిగిన తర్వాత ఆడవారు నుదురు మీద కుంకుమ బొట్టు పెట్టుకుంటారు. పెళ్ళైన మహిళలు ఇంటికి వచ్చి వెళు తున్నపుడు పెద్దవారైతే గౌరవసూచకంగా, చిన్న వారైతే దీవెనగా కుంకుమ బొట్టు పెట్టి సాగనంపడం ఆనవాయితీ.